విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 29, జూలై 2023

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-కూడేరు: రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ముందు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు పరచలేదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి అన్నారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి పొలం సర్వేనెంబర్ 11 లోని 8 ఎకరాల 80 సెంట్లు ప్రభుత్వ. పొలంలో గుడిసెలను నారాయణస్వామి ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాల పూర్తయిన ఇంతవరకు అర్హులైన పేదలని గుర్తించలేదన్నారు. దీంతో పేదలకు ఇళ్ల స్థలాలు లేక ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి స్థలాల్లో కూడా అనుకూలం లేనివి ఇచ్చారన్నారు. గుట్టలు, వంకలు, గుంతల ప్రాంతాల్లో స్థలాలు ఇవ్వడం వలన పేదలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాలనీలకు రోడ్ల సౌకర్యం నీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రజలు నమ్మి ఏకపక్షంగా ఓట్లు వేసి వైయస్సార్ కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. దీంతో అధికారం చేపట్టిన రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఐ

సీనియర్ నాయకులు సంగప్ప, రమణ, సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, ఎస్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, మండల సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, రమణప్ప, వెంకటేశులు, సహాయ కార్యదర్శి నారాయణప్ప, జల్లిపల్లి శాఖ కార్యదర్శి వన్నూరు స్వామి, కమ్మూరు శాఖ కార్యదర్శి కాశీం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-శింగనమల : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసి రెండు మూడు నెలలు అవుతున్నా ఇంతవరకు కూలీలకు బిల్లులు చెల్లించలేదని, వెంటనే అధికారులు స్పందించి కూలీలకు బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు

500 కూలి వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కూలీలకు మెడికల్ కిట్లు, టెంట్లు, పనిముట్లను ,అందించాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ఒక్కో మస్టర్ కుఒక్కో రేటు పెట్టి కూలీల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, టెక్నికల్ అసిస్టెంట్లు కూడా డబ్బులు అందించిన వారికి ఎక్కువ కూలి ఇవ్వని వారికి తక్కువ కూలీ వేస్తున్నారని, అధికారులు వీరిని నియంత్రించుటలో వైఫల్యం చెందారన్నారు. ఉపాధి పని చేసిన కూలీలకు వారంలోపే కూలి చెల్లించాలని, కూలీల వలసలను ఆపి ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.

గిరిజనుల రాష్ట్ర మహాసభలకు తరలి రండి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : ఈనెల 29,30 తేదీల్లో రాయచోటిలో జరుగనున్న ఏపీ గిరిజన సమైక్య రాష్ట్ర మూడవ మహాసభలకు గిరిజన సొదరులందరూ తరలి రావాలని ఎపి సమాఖ్య అధ్యక్షుడు రామాంజనేయులు పిలుపు నిచ్చారు. 29 న శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ర్యాలీ నిర్వహిస్తారని. బహిరంగ సభ ఉంటుందన్నారు. రెండవ రోజు 30న ప్రతినిధుల సభ

చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లాల గిరిజన సమాఖ్య ప్రతినిధులు, భూమిపుత్రులు, ఆదివాసీలు,గిరిజన సొదరులందరు పాల్గొని రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని కోరారు.

పెరాలసిస్ బాధితుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శెట్టూరు : మండల కేంద్రానికి చెందిన బేకరీ రాజు గుండె సంభందిత మరియు పెరాలసిస్ తో ఇటీవల షుగర్ వ్యాధితో కాలు తొలగించడంతో చాలా ఆర్థిక పరిస్థితి ఇబ్బంది పడుతున్న బాధపడుతూ విషయాన్ని తెలుసుకున్న ఉపా ధ్యాయుడు బద్దేనాయక్ శుక్రవారం మండల కేంద్రంలో వాళ్ల గృహానికి వెళ్లి బాధతుని పరామర్శించి

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న బాధితుడికి అండగా ప్రభుత్వ ఉపాద్యాయుడు బద్యే నాయక్ చేయూత అందించారు. అంతేకాకుండా నెలరోజులకు సంబంధించి మందులు రూ. 10వేల ఆర్థిక సాయం చేశారు. దీంతో మండల కేంద్రంలోని ప్రజలు ఇంత పెద్ద మనసున్న ఉపాధ్యాయుడు బద్యే నాయక్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. మీరు చేసిన సాయం ఎప్పుడు మరువలేమని కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ జయరాములు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయి

విశాలాంధ్ర - కదిరి : వైకాపా పార్టీ కనుమరుగయ్యేందుకు రోజులు దగ్గర పడ్డాయని టీడీపీ నాయకులు తెలిపారు. శుక్రవారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్లలో వాల్మీకి విగ్రహం వద్ద మహిళా శక్తి టీం హాజరైయ్యారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో భాగంగా ఒక ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కొక్కరికి 15000 రూపాయలు చొప్పున అందచేస్తామని, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని, మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం, ఇంకా మరెన్నో సంక్షేమ పథకాల ప్రవేశపెట్టనున్నట్లు వారు తెలిపారు. టిడిపి నాయకురాలు పర్వీన్ భాను, ఆశాబి, నిర్మలమ్మ, సరోజమ్మ, దేవి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఛలో విజయవాడ పోస్టల్స్ విడుదల

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి : చలో విజయవాడ పోస్టర్స్ ను ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే.వి.రమణ ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామంలో చలో విజయవాడ పోస్టలను విడుదల చేయడం జరిగింది. ఏపీ రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఆగస్టు ఏడో తేదిన జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాగు సాయం కింద ప్రతి రైతుకు పదివేల రూపాయలు ఇస్తున్న మన రాష్ట్రంలో కూడా ప్రతి రైతుకు సాగు సాయం కింద పదివేల రూపాయలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు పూర్తయిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని రైతుల వ్యవసాయానికి అనుసం ధానం చేయాలని,మోటార్లకు మీటర్లు బిగించరాదని, కేరళ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేసి రైతు రుణ విముక్తి చట్టాన్ని తీసుకొని రావాలని, ఏపీ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మహదేవ్,చెన్నేకొత్తపల్లిమండలసిపిఐ మండల కార్యదర్శినాగరాజు,ముత్యాలప్ప, రైతులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మహిళపై అతికిరాతకంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - యాడికి : మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరిగేంచిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ సీనీయర్ నాయకులు సూర్య నారాయణరెడ్డి సీపీఐ మండల కార్యదర్శి వి.వెంకటరాముడుయాదవ్ అధ్వర్యంలో శుక్రవారం క్రిష్టిపాడులోని గాంధీ విగ్రహము దగ్గర నిరసన కార్యక్రమం చేశారు. ఈసదర్భంగా సీపీఐ సీనీయర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలో దేశవ్యాప్తంగా మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అకృత్యాలు అధికమయ్యాయన్నారు మణిపూర్ రాష్ట్రంలో గత రెండు నెలలుగా ప్రధాన జాతుల మధ్య వైషమ్యాలు పెరిగి దారుణ మారణ కాండ కొనసాగుతోందని ఈ అల్లర్లలో ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇప్పటివరకు 150 మంది మరణించా రని చెప్పు చున్నారని అయితే అనధికారికం గా 500 మందికి పైగానే ప్రాణాలు కోల్పోయారన్నారు అంతేకాక ఈ అల్లర్లలో మహిళపై దాడులు అత్యాచారాలు ఎక్కువయ్యాయన్నారు గత పది రోజుల క్రితం ఇద్దరు గిరిజన స్త్రీలను ఈ అల్లరి మూకలు బహిరంగంగా వి వస్త్రలను చేసి నగ్నంగా ఊరేగించారని ఈ దారుణ సంఘటనపై గత పది రోజులుగా పార్లమెంటులో ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ప్రధాని మాత్రం సమాధానం చెప్పకుండా మౌనం వహిస్తున్నారని విమర్శించారు, రెండు జాతుల మధ్య ఉన్న చిన్న సమస్యను తమ రాజకీయ స్వలాభం కోసం పెంచి పెద్దది చేసి మారణకాండకు తెర తీశారని విమర్శించారు, ఇప్పటికైనా ప్రధాని మౌనం వీడి పార్లమెంట్లో ఈ అంశంపై చర్చకు అనుమతించాల న్నారు అలాగే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తక్షణం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసి మణిపూర్ లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు, దేశమంతా నిరసనలు చేస్తుంటే దేశ ప్రధానికి చీమకుట్టినంతైనా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు,

స్త్రీ మాతృమూర్తి కాదా అని ప్రశ్నించారు, దేశంలో మహిళా శక్తి కన్ను తెరిస్తే భూస్థాపితం అవుతారని హెచ్చరించారు మతోన్మాద రాజకీయాలు మూలన పెట్టి ప్రజాసంక్షేమం కోసం పాటుపడాలన్నారు. అనంతరం సిపిఐ పెద్దవడుగూరు మండలకార్యదర్శివి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ, మణిపూర్ లో మహిళలను వివస్త్రను చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఆ రాష్ట్రంలో శాంతి నెలకొల్పడానికి అన్ని వివక్ష పార్టీలను కలిపి శాంతి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు,మణిపూర్ అల్లర్లలో నష్టపోయిన బాధితులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారంచెల్లించాలని డిమాండ్ చేశారు, హత్యలకు పాల్పడినఅల్లరి కిరాయి మూకలను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలా రంగస్వామి, మండల సహాయ కార్యదర్శి అల్లాబకాష్, కిష్టిపాడు శాఖ కార్యదర్శి, నారాయణస్వామి, అప్పేచెర్ల శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు సి వెంకట రాముడు, రంగస్వామి బద్దెల రాజు, బాల నాయుడు ,కుమ్మరి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సాకే భారతికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామంలో పీహెచ్డీ చేసిన ఏపీ మహిళా సమాఖ్య ఎస్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతి, ప్రసాద్, పద్మావతి, నగర ఉపాధ్యక్షులు కుల్లాయమ్మ, శింగనమల నియోజకవర్గం కార్యదర్శి లక్ష్మీదేవిలు, సాకే భారతిని భర్త శివప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూలి పని ఎరుకల ఎస్టి కులానికి చెందిన ఒక నిరుపేద మహిళ సాకే భారతి ఎన్నో అష్ట కష్టాలుపడి నిత్యము వ్యవసాయ కూలి పనులకు వెళుతూ చదివే తన ధ్యేయంగా తాతయ్య అప్పటికే ఏడవ తరగతి చదువుకొని చదువు మీద ఆసక్తితో ఒక ప్రయోజకురాలుగా తన కాళ్ల మీద తన నిలబడి ఎంతో మందికి ఆదర్శం కావాలని, తన మనవరాలు అయిన భారతిని పట్టుబట్టిన విక్రమార్కుడిలా ఇంటర్మీడియట్ డిగ్రీ చదివించి తాతకాలం గడిచిన తర్వాత ఇంతటితోచదువు ఆపకూడదని, తన భర్త శివప్రసాద్ పట్టుదలతో సాకే భారతి పీజీ చదివిన తరువాతఒక పాపకు జన్మనిచ్చితర్వాత కెమిస్ట్రీ తీసుకొని ఎస్కే యూనివర్సిటీలో పీహెచ్డీ కూడా చదివిందని,గవర్నర్‌తో పట్టా తీసుకొని ఎంతో మందికి ఆదర్శకురాలి గా నిలిచిందన్నారు. రేకుల షెడ్డులో కాపురం చేస్తూ చాలా బీదరికంతో సెలవులప్పుడు కూలి పనికి పోయి ఆ డబ్బులతో కాలేజీకి పోతూ డబ్బులు లేనప్పుడు నడుచుకుంటూ కూడా వెళ్లి తను అనుకున్న స్థాయికి వెళ్లగలిగిన భారతి చదువులతల్లికి ఎస్కే యూనివర్సిటీ ప్రొఫెసర్ ఇంకా ప్రోత్సాహం ఇచ్చి ఆమెకి ఒక ధైర్యం నింపి ముందుకు సాగాలని సూచించిందన్నారు. ప్రభుత్వం భారతికి ఉద్యోగం కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

50అడుగుల భారీ కటౌట్ పెట్టిన అభిమానులు

విశాలాంధ్ర-గుంతకల్లు : భవిష్యత్తులో రాజకీయ అడుగులకు ముందడుగు వేసిన చిన్నబాబు తండ్రి మాజీ ఎమ్మెల్యే గాదిలింగప్ప గుంతకల్లు అభివృద్ధికి ఎంతో కృషిచేసి చేసి గుంతకల్లు నియోజకవర్గం గుండెల్లో నిలిచిపోయారు. ఆయన బాటలో రాజకీయాల్లోకి మళ్లీ అడుగులు వేస్తున్నానంటూ నియోజవర్గంలో జోరుగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే నేడు గాదిలింగేశ్వర బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన పెద్ద ఎత్తున పట్టణంలో అబిమానులు పోస్టర్లు వేశారు. అయితే 50 అడుగుల చిత్రపటం కటౌట్ ను ఆర్టీసీ బస్టాండ్ వద్ద అభిమానులు ఏర్పాటు

చేశారు.అయితే ఇది పట్టణంలో ఎంతో ఆకర్షణీయంగా పట్టణ ప్రజలకు కనబడుతుంది. ఆయన పుట్టినరోజు వేడుకలకు పట్టణంలో పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తారని ముందస్తుగా సన్నాహాలు ఏర్పాట్లు చేశారు.

ఓటరు జాబితా సర్వేలో వాలంటీర్లు పాల్గొనకూడదు

విశాలాంధ్ర-రాప్తాదు : ఓటరు జాబితా సర్వేలో వాలంటీర్లు పాల్గొంటే చర్యలు తప్పవని రాప్తాదు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి హెచ్చరించారు. రాప్తాదు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో ఓటరు జాబితా సర్వేను బీఎల్‌వోలు సమగ్రంగా చేపడుతున్నారని, ముందు ముందు కూడా ఎలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు కొత్త ఓటర్ల నమోదు గాను ఫామ్-6, ఓటర్ల తొలగింపునకు ఫార్మ్-7, మార్పులు చేర్పులకు ఫామ్-8 పరిశీలించి పూరించాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఓటరు జాబితా సర్వే సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఓటు నమోదు సహాయ అధికారి ప్రాప్తాదు తాసిల్దార్ లక్ష్మీనరసింహ, ఎంపీడీఓ సాల్మన్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, వైసిపి టీడిపి సిపిఐ సిపిఎం బిజెపి నాయకులు పాల్గొన్నారు.

చిన్నబాబు తూకంతో చెక్కరను సమర్పించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-గుంతకల్లు : మండలంలోని గొల్లలదొడ్డి గ్రామంలో జరిగిన పీర్ల పండుగ వేడుకలకు పీర్ల పండుగ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వైఎస్ ఆర్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబాబు హాజరయ్యారు. ఈయన కు, గ్రామస్థులు,పీర్ల పండుగ కమిటీ సభ్యులు పూలమాల వేసి భారీ బాణా సంచా పేల్చి, బ్యాండు మేళాల వాయుద్యాల మధ్య చిందులు వేస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పీర్ల మకామ్ వద్ద కు చేరుకొని పీర్ల కు ప్రత్యేక పూజలు చేసి చిన్నబాబు తూకంతో చెక్కరను గ్రామస్తులు సమర్పించి అగరబత్తిలను చదివింపులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాల్మీకి రామాంజి,శివం,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మరణించిన కుటుంబానికి 25 లక్షలు ప్రభుత్వం ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మార్కెట్ యార్డ్ లో ఉండే ఏ.ఈ రవిచంద్ర కి వినతి పత్రం సమర్పించారు.సిపిఐ పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వి. రాము రాయల్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, రైతు సంఘం నియోజవర్గం కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ... ధోని ముక్కల రోడ్డు ఆర్డిటి కార్యలయం పెట్రోల్ బంక్ దగ్గర గృహాలకు విద్యుత్తు సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం ఉందన్నారు.అయితే ఆ ట్రాన్స్ఫారం వలన ఆ గృహాలకు విద్యుత్ ఎక్కువ తక్కువ వచ్చి విద్యుత్ బల్బులు టీవీలు విద్యుత్ ఉపకరణాలు కాలిపోవడం జరిగిందన్నారు.కనుక సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం స్థానంలో త్రీఫేస్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలి విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉన్నందునా కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్ఫారాలు చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఆర్ టి టి ఆఫీస్ దగ్గర పెట్రోల్ బంక్ దగ్గర విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల తీగల కున్న కరెంటు చెట్టుకి విద్యుత్ ఉండడంతో విద్యుత్ షాక్కు గురై మరణించిన పుల్లయ్య అతని కుమారుడకు శివ లకు విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులు ఆ కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో భారత

కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యంలో ప్రజలందరినీ కలుపుకొని ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, జనసేవ దళ్ రాష్ట్ర ఇన్స్ట్రక్టర్ మురళీకృష్ణ ,డిహెచ్పిఎస్ నాయకులు మల్లయ్య, రైతు సంఘం నాయకులు ఉమ్మర్ భాష, ఆర్ టి టి కాలనీ మహిళలు భవాని, నాగమ్మ, పద్మావతి, రాజేశ్వరి, దేవేంద్ర, రమాదేవి, జయలక్ష్మి, భీమ లింగమ్మ రంగవేణి మస్తానమ్మ రమేష్, కేశన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పెద్ద సరిగెత్తు

విశాలాంధ్ర-బొమ్మనహల్: మండలంలోని వివిధ గ్రామాల్లో గత మూడు రోజుల నుండి పీర్ల పండుగ ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని గోవిందవాడ, దర్గా పొన్నూరు, ఉద్దేహళ్, గోనెహళ్ తదితర గ్రామాల్లో పీర్ల చావిడిలో కొలువుదీరిన పీర్ల దేవుళ్లకు చక్కెర చదివింపులతో భక్తులు వారి మొక్కలు తీర్చుకున్నారు. పిల్లలకు చెక్కలతో తులభాగం చేయించుకున్నారు. అనంతరం పీర్ల దేవుళ్ళు పూర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. శనివారం సాయంత్రం

జలధి ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-ఉరవకొండ : చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందా మని విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం విడపనకల్లు మండల పరిధిలోని గడేకల్ గ్రామం సచివాలయం ప్రాంగణంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని సర్పంచ్ సుశీల ఉమాశంకర్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ చెట్లు నాటడంతో పాటు ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చెట్లే జీవకోటికి ప్రాణాధార మన్నారు. ప్రకృతిని ప్రేమించి పర్యావరణాన్ని కాపాడుకుంటే ఆ ప్రకృతి తిరిగి మనకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రకృతిని కాపాడకపోతే ఓజోన్ పొర దెబ్బ తిని పర్యావరణం కలుషితం అవుతుందన్నారు. తద్వారా వివిధ రకాల అనారోగ్య సమస్యలకు గురి కావడంతో పాటు సృష్టిలో ఉన్న జీవజాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడే బాధ్యత తీసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తపదార్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నీటిని కలుషితం కాకుండా చూసుకోవాలని సూచించారు. ఎంపీటీసీ ఓబులేసు, వైఎస్ఆర్సిపి నాయకులు కరణం భీమిరెడ్డి,మాల్యం ఎర్రన్న,ఉమాశంకర్,సునీల్ రెడ్డి,రామాంజనేయులు,చిన్న తిక్కన్న,మేకల నాగరాజు పాల్గొన్నారు.

టెంకాయల విక్రయానికి బహిరంగ వేలం

విశాలాంధ్ర-తాడిపత్రి : పెద్దపప్పూరు మండలంలోని చిన్న పప్పూరు గ్రామంలో వెలిసిన అశ్వత్థ నారాయణస్వామి, శ్రీ చక్ర భీమ లింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో కొబ్బరికాయలు విక్రయము, హెూటల్ నిర్వహించుకొనుటకు బహిరంగ వేలం వేయుచున్నామని ఆలయ ఈవో ఎం.వి. సుబ్రహ్మణ్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటవ తేదీ 11 గంటల సమయంలో ఆలయ ప్రాంగణం లో ఆలయ చైర్మన్ ఎం. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ నియమ నిబంధనలు లోబడి బహిరంగ వేలం వేయుచున్నామని వేలంలో పాల్గొను వారు దరఖాస్తు రుసుము వేయి రూపాయలు చెల్లించి దరఖాస్తు తీసుకోవాలని చెప్పారు. వేలం పాటను ఏ కారణం చేతైనా నిలుపుదల చేయడానికి ఈవోకు అధికారం ఉన్నదని తెలియజేశారు.

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
OS. NO. .447/2022

జె.సంజీవ రెడ్డి ....వాది
ఎదురు
సి.వెంకటరమణ ....ప్రతివాది

TO
సి.వెంకటరమణ S/O చల్లాకలువకొండయ్య, వేములపల్లె, కొండాపురం గ్రామము, యల్లనూరు మండలం, అనంతపురం జిల్లా

ప్రతి వాదికి దావా సమన్లు

పై దావాలో వాది తన ప్రోనోటు బాకీ రాబట్టు కొను నిమిత్తము ప్రతివాదివి ఆయిన నీపైన పై కోర్టులో దావా ధాఖలు చేసి యున్నాడు. పైదావాలో నీ హాజరు నిమిత్తము కోర్టువారు 21-08-2023 వాయిదా వేసి యున్నారు.

పై తేదీన నీవు స్వయంగాకానీ , వకీలు ద్వారా కానీ ఉదయం 10.30 ని॥లకు హాజరై అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేనియడల నీపరోక్షమున తీర్మానించెదరు.

కోర్టు ఉత్తర్వులు మేరకు
శ్రీ సి.రమేష్‌నాథరెడ్డి, కె.శంకరరెడ్డి
వాది తరుపున న్యాయవాదులు తాడిపత్రి

ఫీవర్ సర్వే,ఫ్రైడే డ్రైడే కార్యక్రమం తనిఖీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : అనంతపురం నగరంలోని శ్రీనివాసనగర్‌లో జిల్లా మలేరియా అధికారి ఓబులు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ను శుక్రవారం సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మలేరియా, డెంగీ జ్వరాలు, వాటిని కలిగించే దోమల నియంత్రణ గురించి ప్రజలకు వివరించారు. ఏ కుటుంబంలో ను డెంగీ కేసు రాకుండా నియంత్రణ చేయగలిగితే మనం ఆ కుటుంబానికి ఆదాయం సమకూర్చినవారం అవుతామని ,ఆరోగ్యసిబ్బంది, వాలంటీర్ల లకు సూచించారు. ఫీవర్ సర్వే జరుగు విధానం పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సహాయ మలేరియా అధికారి సత్యనాపే యన్ యం ,వాలంటీర్స్ ఒకరికొకరు సహకరించుకొని ఫీవర్ సర్వే 15 రోజుల కొకసారి 100% పూర్తి చేయాలని కిట్ మెథడ్ పద్ధతిలో పరీక్ష చేసి అందులో పాజిటివ్ అయితే ప్రభుత్వ ఆసుపత్రికి పంపాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాస నగర్ లోని 64-65 అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల ఆరోగ్యం గురించి

తెలుసుకొని వారి పట్ల శ్రద్ధ చూపాలన్నారు. అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సూపర్ వైజర్లు నూర్ బాషా, శ్రీధర్, అంగన్వాడీ టీచర్లు అనిత, అలీమా,ఆశవాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్యపై విచారణ చేపట్టిన డిఎస్పి

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని గుంజువారిపల్లికి చెందిన ఇంటర్మీడియట్ చదువుతున్న స్వర్ణలత(16) గురువారం రాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంగతి విధితమే. కదిరి డిఎస్పి శ్రీలత ఆ గ్రామానికి విచ్చేసి ఆత్మహత్యకు గల కారణాలను గ్రామస్తులతో పాటు తల్లిదండ్రులను అడిగి తెలుసుకొని అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సలీం ను, అతనికి సహకరించిన నవీన్ ను ఇద్దరినీ అదుపులోనికి తీసుకొని విచారణ చేస్తున్నట్టు తెలిపారు. కదిరి రూరల్ సిఐ శంకర్ నాయక్, తనకల్లు ఎస్ఐ రాంభూపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 29, జూలై 2023

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కదిరి : ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం కదిరి సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగే గిరిజన సమాఖ్య మహాసభలు ఈనెల 29 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మాసాపేట మార్కెట్ యాడ్ వరకు ప్రదర్శన జరుగుతుందని తెలిపారు.అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు బంగ్లా సర్కిల్ కాలేజ్ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరుగుతుందన్నారు.నేడు దేశంలో,రాష్ట్రంలో జరుగుతున్న గిరిజన, దళిత, బహుజన మైనార్టీ వర్గాలపైన రోజు రోజుకు దాడులు పెరిగి పోతున్నాయన్నారు.అధికారంలో ఉన్న వైసీపీ పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు గొంతు ఎత్తి మాట్లాడలేకపోతున్నాయన్నారు. ఈ వర్గాలను కాపాడుకోవడానికి ప్రశ్నించే గొంతుకలుగా తయారు కావాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర మూడవ మహాసభలు అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి పట్టణంలో మూడు రోజుల పాటు జరగబోతున్నాయని తెలిపారు.ఈ సభలకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుండి ఆట పాటలతో గిరిజన కళా నృత్యాలు చేసే కళాకారులు హాజరుకానున్నారని,ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్య నారాయణ మూర్తి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, అరుణోదయం విప్లవ గాయని విమలక్క పాల్గొననున్నారన్నారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా గిరిజనులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ మహాసభలను విజయవంతం చేయాలని వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు.

ఓపెన్ స్కూల్లో అధిక ఫీజులు నియంత్రించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు : సత్యసాయి జిల్లాలో ఓపెన్ స్కూల్లో కోఆర్డినేటర్లు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుండి అధిక

ఫీజులు వసూలు చేస్తున్నారని వారి పైన చర్యలు తీసుకోవాలని ఓపెన్ స్కూల్ జిల్లా విద్యాశాఖ అధి కారి లాజర్‌ను ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి కోరారు.శుక్రవారం కొత్తచెరువులోని డీఈవో కార్యాలయంలో ఆయనకు వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఓపెన్ స్కూల్ విద్యార్థులు 19 వందల రూపాయలు ఫీజులు వసూలు చేయాలని,అలా చేయకుండా10వేలనుండి20వేలరూపాయలవరకు వసూళ్లు చేస్తున్నా రన్నారు.ఓపెన్ స్కూల్లో ట్యూటర్లను ఏర్పాటు చేయకుండా నిర్వహించినట్టు ఆ డబ్బులను స్వాహా చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలను కూడా విద్యార్థులకు ఇవ్వడం లేదన్నారు. వారి పైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ రెడ్డి, నాయకులుపవన్,అబ్రహం పాల్గొన్నారు.

అర్హత గల ఓటర్లు ఉండేటట్లు దృష్టి సారించండి

విశాలాంధ్ర-ధర్మవరం : 2024 ఎన్నికల దృష్ట్యా ధర్మవరం నియోజకవర్గంలో అర్హత గల ఓటర్ల యొక్క ఓటు గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండేటట్లు తగిన దృష్టిని సారించాలని మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారి వ్యక్తిగత కార్యాలయంలో ఓటరు జాబితా వెరిఫికేషన్ సర్వే పై కార్యకర్తల పనితీరు పై మండలాల వారిగా వారు చర్చించారు. అనంతరం గోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి వార్డు, గ్రామములో ఓటరు వెరిఫికేషన్ పై ప్రత్యేక దృష్టి ఉండాలన్నారు. దొంగ ఓట్లు, జీరో డోర్ నెంబర్ తో పాటు నూతన ఓటర్ల నమోదు కూడా తప్పనిసరిగా దృష్టి సారించాలని నిర్లక్ష్యం పనికిరాదని తెలిపారు. ఓటు సర్వే నామమాత్రం కాదని పక్కాగా ఉండేటట్లు చూడాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలు దేనిని తెలిపారు. ఆగస్టు 10వ తేదీ లోపు వెరిఫికేషన్ పూర్తి కావాలని, తర్వాత 50ఇళ్లకు ప్రజాసేవకుడును ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నాయకులు సుదర్శన్ రెడ్డి, డిష్ రాజు, దుస్సా కృష్ణ, బోడగల గిరిధర్, తుంపర్తి పరమేష్, దేవేందర్ రెడ్డి ,నబి రసూల్, చిలకం సూర్య నారాయణరెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సిఎం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయండి

విశాలాంధ్ర-ధర్మవరం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీ పేరిటతో రాష్ట్ర ప్రజలకు మోసం చేస్తున్న వివరాలను, ప్రజలకు పూర్తి దశలో తెలియజేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలైన అనంతపురం,పుట్టపర్తి లలో ముఖ్యమంత్రి ఇచ్చిన జగనన్న కాలనీలను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు ఇన్చార్జులు శనివారం పర్యటించాలని వారు తెలిపారు. ఎన్నో అబద్ధాలు చెప్పి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసింది ఏమీ లేదని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని తెలిపారు. శనివారం మొత్తం రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ నాయకులు ఈ జగనన్న కాలనీ సందర్శించి, వాస్తవాలను వీడియోలు తీసి, కొన్ని ఫోటోలను తాము తెలిపిన వాట్సాప్ లకు పంపాలని తెలిపారు. వాగులు వంకలు, కొండ ప్రాంతాలలో పేద ప్రజలకు ఇల్లు పట్టాలు ఇవ్వడం జరిగిందని, అలాంటి చోట పేద ప్రజలు ఏ విధంగా ఇల్లు కట్టుకుంటారని? అలాంటి ఘటనలను కూడా తెలుసుకొని వివరాలను పంపాలని తెలిపారు. మరికొన్నిచోట్ల రోడ్లు కూడా వేయకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజల యొక్క కష్టాలు ప్రభుత్వానికి తెలియటం లేదని దుయ్యబట్టారు. జగనన్న కాలనీలో జరుగుతున్న వట్టింటి మోసాలను ప్రజలకు పూర్తిగా తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడని, ప్రజలు ఇప్పటికైనా గ్రహించాలని తెలిపారు.

ఓటర్ సర్వే పారదర్శకంగా కొనసాగించాలి

విశాలాంధ్ర-ధర్మవరం : ఓటర్ సర్వేను పారదర్శకంగా బాధ్యతగా కొనసాగించాలని ఎలక్ట్రాల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఆర్డీవో తిప్పేనాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం పట్టణంలోని పలుచోట్ల నిర్వహించబడుతున్న ఓటర్ సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా బిఎల్ఓ, బిఎల్ఏ లతో ఇంటింటా తిరుగుతూ ఓటర్ సర్వే నిర్వహణ చేసిన తీరును నేరుగా ఓటర్లతో అడిగి తెలుసుకున్నారు. కుటుంబంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు? అందరికీ ఉన్నాయా? లేదా? కుటుంబములో ఎవరైనా వేరేచోట, వేరే ఊర్లో ఉన్నారా? అన్న వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఓటర్ జాబితా ప్రకారం ఇంటి నెంబర్ తో సహా కరెక్టుగా ఉందా? లేదా? అన్నది కూడా వారు పరిశీలించారు. అనంతరం బిఎల్ఓకు, బిఎల్ఏ ఓటర్ సర్వే విధానంపై మరికొంత అవగాహన కల్పిస్తూ, ఎక్కడా ఎటువంటి తప్పిదాలు జరగకుండా బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు 35 కుటుంబాలను ఓటర్ సర్వేలో సర్వే చేయాలని తెలిపారు. అనుకున్న షెడ్యూల్ తేదీకు పూర్తి చేసి, ఎప్పటికప్పుడు వివరాలను తహసిల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాహసిల్దార్ అనిల్ కుమార్ రెడ్డి, సిబ్బంది రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-బుక్కపట్నం : మండల పరిధిలోని మారాల గ్రామానికి చెందిన సురేంద్రబాబు అనే వ్యక్తి నుంచి 43 కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల

మేరకు శనివారం మారాల గ్రామాన్ని సందర్శించి తిరిగి వస్తుండగా యాదాలంకపల్లి గ్రామం వద్ద పోలీస్ వాహనాన్ని చూసి అనుమానాస్పదంగా ఉన్న సురేంద్రబాబు ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న43 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.ఏఎస్ఐ రమణ, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటరు గుర్తింపు కార్డు కలిగి ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి ఒక్కరూ ఓటరు గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి విధిగా ఓటరు కార్డు నమోదు చేయాలని ఆర్డీవో, ఎలక్ట్రాల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో వారు ఓటర్ సర్వే పై సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఈనెల 27వ తేదీ వరకు నియోజకవర్గంలో ఓటర్ సర్వే ప్రగతి వివరాలను వారు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తము 2,30,796 ఓట్లు ఉన్నాయని ఇప్పటివరకు సర్వేలో 12,969 పూర్తి చేశామని తెలిపారు. ఇందులో నియోజకవర్గంలోని ధర్మవరం,బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో నూతన ఓటర్లు 291, తొలగింపులు 26, మార్పులు, చేర్పులు243 కలవని తెలిపారు. అనుకున్న షెడ్యూల్ తేదీ ప్రకారం తప్పక పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఓటు సర్వేలో బిఎల్ఓ లు కీలకపాత్ర వహించాలని తెలిపారు. ఓటర్ సర్వేలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు, బిఎల్ఏలు సహాయ సహకారాలు అందిస్తూ, నియమ నిబంధనల ప్రకారం ఓటర్ సర్వేను పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎక్కడ కూడా దొంగ ఓటుకు తావూ ఇవ్వరాదని, అలా చేస్తే ఎన్నికల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఓటర్ సర్వే కార్యక్రమం ఈనెల 21వ తేదీ

నుండి ఆగస్టు 21వ తేదీ వరకు నిర్వహించబడునని తెలిపారు. ప్రజలు కూడా మీ వద్దకు వచ్చే అధికారులకు సహాయ సహకారాలు అందించి, ఓటు సర్వేను విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం కొందరు రాజకీయ పార్టీ నాయకులు ఓటు నమోదు తొలగింపు, చేర్పులు, మార్పులు విషయంలో పలు అనుమానాలను తెలియజేశారు. వాటికి ఆర్డిఓఆ అనుమానాలకు నివృత్తి చేశారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు రానివ్వరాదని తెలిపారు. ఎన్నికల ఉప తాసిల్దార్ అనిల్ కుమార్ రెడ్డి, సిబ్బంది రాజ్ కుమార్ పాల్గొన్నారు.వహించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సర్వేలో బీఎల్‌వోలు అలసత్వం ప్రదర్శిస్తే ఎన్నికల కమిషన్ నియమాలకు లోబడి చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు.

మొక్కలను నాటుతూ వాటిని సంరక్షించాలి

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలని తహసిల్దార్ యుగేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయ ఆవరణములో తాహసిల్దార్ తో పాటు సిబ్బంది కూడా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా యుగేశ్వరి దేవి మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని, వర్షాలు కురుస్తున్న ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనం పెంపుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. విస్తృతంగా మొక్కలను విరివిరిగా నాటాల్సిన అవసరం అందరి మీద ఉందని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని తెలిపారు. ఇందుకోసం సమీపంలోని నర్సరీలో నుండి కావలసిన మొక్కలను తెచ్చుకొని సిద్ధంగా ఉండాలని తెలిపారు. మొక్కలు నాటిన తర్వాత వాటికి ప్రతిరోజు నీరును పోస్తూ, సంరక్షించాల్సిన బాధ్యత కూడా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ మొక్కల పెంపక కార్యక్రమాన్ని స్వీకరించి, విజయవంతం చేయుటలో సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ ఈశ్వరయ్య, వీఆర్వో నజీర్, వెంకటరామిరెడ్డి తోపాటు వీఆర్ఏలు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-నల్లచెరువు : ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నల్లచెరువు పిహెచ్సి తనిఖీ లో భాగంగా చిన్న ఎల్లంపల్లిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ వి కృష్ణారెడ్డి పర్యటించారు. గ్రామంలో గల ప్రతి ఇంటిని సందర్శించి ఇంటి బయట

పడవేసిన వాడిన డబ్బాలు, నీరు నిల్వ ఉన్న పాత్రలు, తొట్టి లను పరిశీలించారు. అనంతరం మలేరియా మరియు డెంగీ అవగాహన ర్యాలీ లో పాల్గొని డెంగ్యూ మలేరియా పై అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ప్రతి ఒక్కరు ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ద్వారా ప్రతి శుక్రవారం ఇంటిలో పాత్రల్లో గల నీటిని పారవేసి ఒక గంట పాటు ఆరబెట్టి తిరిగి నీటిని నింపుకోవాలని తెలియజేశారు. ఇంటి పరిసరాలలో టెంకాయ చిప్పలలో పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలు ఎప్పుడు పొడిగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం ఇంటిలో వేపాకు పొగ వేసుకోవాలని దోమతెరలు తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలియజేశారు. వైద్య సిబ్బంది ప్రజలకి సలహాలు సూచనలు ఇస్తూ ఉండాలని ఎటువంటి అజాగ్రత్త పాటించవద్దని తెలిపారు. పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ అయినుద్దీన్, సిహెచ్ఓ రామచంద్రారెడ్డి, మలేరియా సిబ్బంది రామానుజులు,భాష, ఏఎంఓ లక్ష్మీ నాయక్,ఏఎన్ఎం షరీఫా, హెల్త్ అసిస్టెంట్ నారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణం ప్రభుత్వం వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల పరిధిలోని మేకల పల్లి సమీపంలో ఉన్న రోడ్డు కల్వర్టు కూలిపోయే ప్రమాద పరిస్థితి సందర్భంగా పెనుగొండ నియోజకవర్గ తెలుగు దేశం నాయకులు కురుబ కృష్ణమూర్తి శుక్రవారం క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలించారు.ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూఈ మేకలపల్లి సమీపంలో ఉన్న ఈ కల్వర్టు కూలిపోయే ప్రమాదంలో ఉందని,ఈ రోడ్డుపై మడకశిర వైపు వెళ్లే వాహనదారులుపలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికే ఈ కల్వర్టు పైన పలు ప్రమాదాలు జరిగి కాళ్లు చేతులు విరిగి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకొని వికలాంగులుగా తయారయ్యారని, ఈ కల్వర్టు కూలిపోతే20గ్రామాలకురాకపోకలునిలిచిపోతాయని, ప్రజలను బెదిరి స్తున్నారని, ఈ కల్వర్టు పునర్నిర్మాణం చేతకాకపోతే తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, చందాలు వేసు కొని నిర్మించుకోవడానికిసిద్ధంగా ఉన్నామని హెచ్చరిం చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవలసిన అవసరం ఉందని చంద్రబా బునాయుడు సిఎంగా ఉంటేనే ఏపి రాష్ట్రంఅభివృద్ధిసంక్షేమంజరుగుతుందని తెలియజేశారు.

పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం : పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు. వైకే. శ్రీనివాసులు, కార్యదర్శి సున్కు సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్వాతి క్లినిక్ లో ఆగస్టు 6వ తేదీన యువర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో నిర్వహించబడు ఉచిత కంటి వైద్య శిబిరం యొక్క కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ చక్ర హాస్పిటల్, కర్నూలు వారిచే యువర్స్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఆగస్టు ఆరవ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు వరకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల యందు ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ వైద్య శిబిరమునకు దాతలుగా జయంతి గీతా వాణి, జయంతి వినోద్ కుమార్ అండ్ సన్స్ వారు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ శిబిరంలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ కార్డ్, ఆధార్ కార్డ్ వెంట తీసుకొని రావాలని తెలిపారు. తొలుత శిబిరమునకు వచ్చిన వారి కళ్ళను కంటి డాక్టర్ల చే వైద్య చికిత్సలు అందించిన తర్వాత ఎంపికైన వారిని క్యాంపు రోజే హాస్పిటల్కు తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. కంటి శుక్లమ్ములు గలవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అర్హులైన వారికి కూడా ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. తదుపరి రోగులకు కంటి ఆరోగ్యం పట్ల తగిన ఆరోగ్య సూత్రాలు కూడా వివరించడం జరుగుతుందన్నారు. కావున పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు చైర్మన్ రమేష్ బాబు, ఆర్యవైశ్య దేవాలయ కమిటీ చైర్మన్ టిఎస్. కన్నయ్య, డాక్టర్ సుబ్బారావు, పోలా ప్రభాకర్, బండ్లపల్లి రంగనాథం, చాంద్ బాషా,వాసుదేవుడు, బండి నాగేంద్ర, ఓ వి. ప్రసాద్, షీలా నాగేంద్ర, ఆర్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాంగల్య షాపింగ్మాల్‌ను తప్పక అడ్డుకుంటాం

విశాలాంధ్ర-ధర్మవరం : మాంగల్య షాపింగ్ మాల్ను ధర్మవరంలో తప్పక అడ్డుకుంటామని ధర్మవరం పట్టు వ్యాపారస్తుల సంఘం వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శమీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పట్టు వ్యాపారస్తుల సంఘం నాయకులు కలవల రాంకుమార్, కలవల మురళి, ఖలీల్, పోలా ప్రభాకర్, గిర్రాజు రవి, ఉడుముల రామచంద్ర

తదితరులు మాట్లాడుతూ మాంగల్య షాపింగ్ మాల్ వారు ఇప్పటికే కొన్ని నగరాలలో బ్రాంచ్లను పెట్టడం జరిగిందని, ఏపీ అంతటా పెట్టాలన్న దురుద్దేశంతో ధర్మారంలో కూడా షాపింగ్ మాల్ తో పాటు జూలర్స్ షాపింగ్ కూడా ప్రారంభిస్తే తాము తప్పకుండా అడ్డుకునే తీరుతామని హెచ్చరించారు. తాత ముత్తాతల కాలం నుంచి చేనేత పరిశ్రమను ఆధారం చేసుకొని వందలాదిమంది పట్టు వ్యాపారస్తులు ధర్మవరంలో జీవిస్తూ ఉంటే, షాపింగ్ మాల్ పేరుతో ధర్మవరంలో అడుగుతే వ్యాపారస్తుల జీవనం మనుగడ ప్రశ్నార్థకము అవుతుందని తెలిపారు. ఉత్పత్తులు వాలే చేసి క్రయవిక్రయాలు కూడా మాంగల్య షాప్ వాళ్లే నిర్వహిస్తే ఏళ్ల తరబడి ఆధారపడిన చేనేత పరిశ్రమకు చెందిన కార్మికులు, వ్యాపారస్తులు ఏమి కావాలని వారు ప్రశ్నించారు. వారి మనుగడ ఏమవుతుందోనన్న భయాందోళనలు ఉన్నాయని తెలిపారు. వీవర్స్ తోనే నేరుగా వ్యాపారాలు కొనసాగిస్తే, ఏళ్ల తరబడి ఉన్న వ్యాపారస్తుల పరిస్థితి ఏంటి అని వారు ప్రశ్నించారు. తాము రాజకీయంగా గాను, ప్రత్యక్షంగా గాను, పరోక్షంగా గాను ఎదుర్కొని తీరుతామని సవాల్ విసిరారు. వ్యాపారుల జీవనమును తొలగించడానికి షాపింగ్ మాల్ వాళ్లు ఇలాంటి దురుద్దేశం వ్యాపారం చేయడం తగదని హితవు పలికారు. వీటి పట్ల తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆగస్టు నాలుగవ తేదీన శాశ్వత వ్యాపారస్తుల అసోసియేషన్ సంఘమును ప్రారంభిస్తునా ్నమని, తద్వారా ధర్మవరంలో వ్యాపారస్తులను కాపాడుకుంటూ వారికి భద్రత కల్పిస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం తోపాటు స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి కూడా మాకు అండదండలుగా ఉన్నారని, వారికి కూడా తమ కష్టాలను వినతి పత్రం ద్వారా అందించబోతామని తెలిపారు. ప్రస్తుతం చేనేత పరిశ్రమను నమ్ముకున్న చేనేత కార్మికులు వ్యాపారస్తులు ఏకధాటిగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవలసిన సమయం ఆసన్నమైనదని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దత్త శివ, పోలా ప్రభాకర్, పోలా వెంకటరమణ, చింతా బాలకృష్ణ ,పుల్లయ్య, కాజా హుస్సేన్, చలపతి, దాసరి శ్రీరాములు, కాచర్ల అంజి, కోటమ్మ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

విశాలాంధ్ర-లేపాక్షి : ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు చెట్లు నాటి ప్రకృతిని పరిరక్షించినప్పుడే మానవుని ఆరోగ్యం ప్రకృతి అభివృద్ధి చెందుతుందని లేపాక్షి తాహసిల్దార్ బాబు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం లో భాగంగా శుక్రవారం తాహసిల్దార్ కార్యాలయం వెనుక భాగంలో చెట్లు నాటారు. వర్షాకాలంలో ప్రతిచోట చెట్లు నాటడం వల్ల నీటి ఎద్దడి కూడా లేకుండానే చెట్లు తానంతకు తాను పెరిగే అవకాశం ఉందని, ఈ సమయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగంగా భావించి చెట్లు నాటాలని తాహసిల్దార్ తెలిపారు. రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు ఖాళీ చేయాలని బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ముదిరెడ్డిపల్లి సుభాష్ నగర్ లో నివాసముంటున్న లక్ష్మీదేవమ్మ ఆమె కుమార్తెలు భాగ్యలక్ష్మి, భారతి, మంజుల నివాసముంటున్న ఇల్లును ఖాళీ చేయించాలని కొందరు బెదిరిస్తున్నారని నిన్నటి రోజున హిందూపురం ప్రెస్ క్లబ్ నందు వారు

తెలియజేశారు. వివిధ పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించిన సిపిఐ నాయకులు వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పి సిపిఐ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పట్టణంలోని మానవతావాదులంతా స్పందించాలని ఇల్లు తప్ప ఇంకేమీ ఆధారం లేదని బాధితులు కన్నీటిపర్యంతమయ్యారనీ, ఇలాంటి నిరుకడు పేదరికంలో మగ్గు తున్న ఈ పేద మహిళలకు అన్యాయం చేస్తున్న వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని,లక్ష్మీదేవమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ కోరారు. తమ ఇల్లు ఖాళీ చేయించమని బెదిరిస్తున్న వ్యక్తులపైన పోలీసులు సుమోటోగా కేసునమోదుచేసి, అభాగ్యులైన లక్ష్మీదేవమ్మ కుటుంబానికి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు అండగా నిలబడాలని సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. సిపిఐ హిందూపురం పట్టణ నాయకులు చలపతి, కృష్ణ, ముత్యాలప్ప పాల్గొన్నారు.

రసాభాసగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కవిత విజయరంగగౌడు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం రసాభాసగా సాగింది. మండల వ్యవసాయ అధికారి సమీక్ష నిర్వహిస్తున్న సమయంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ జోక్యం చేసుకొని వేరుశనగ మినీ కిట్లను సక్రమంగా పంపిణీ చేయకపోగా స్థానిక ప్రజా ప్రతిథులకు సమాచారం ఇవ్వకుండా తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించిందని వ్యవసాయ అధికారి పై మండిపడ్డారు.ఐసిడిఎస్ శాఖ పంచాయతీరాజ్ శాఖ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం శాఖ వెలుగు శాఖ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ శాఖ విద్యాశాఖ అధికారులు తమనివేదికలను చెదివి వినిపించారు.మండలంలో ఏపీ ఎస్ఆర్టీసీ బస్సును సక్రమంగా సమయానికి నడపాలని హిందూపురం నుండి శిర వెళ్లే బస్సును అలాగే హిందూపురం నుండి ఎం.రాయాపురం మీదుగా శిర కు వెళ్లే బస్సును శిరా నుండి గుడ్డుగుడికి మీదుగా హిందూపురం వెళ్లే బస్సులను యథా విధంగా కొనసాగించాలని కోరారు. సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు... అన్ని పంచాయతీలోనూ నిధులు తమకు కేటాయించాలని నిరసిస్తూ అదేవిధంగా తమ సమస్యలు పరిష్కారం కానీ సర్వసభ్య ఎందుకో అంటూ బహిష్కరిస్తూ మండల పరిషత్ కార్యాలయం ముందు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు సమకూర్చడంలో విఫలమవుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను పక్కదారి పట్టించి మమ్ములను అనాథలుగా చేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి పంచాయతీలకు అందాల్సిన 14 15వ ఆర్థిక సంవత్సరం నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఎంపీడీవో జోక్యం చేసుకొని తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారుజడ్పిటిసి అనంతరాజు, వైస్ ఎంపీపీ నాగరాజు, రత్నమ్మ, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో కల్లుమడి ఆజాద్, ఈవోఆర్డి కృష్ణప్ప, సిడిపిఓ నాగమల్లేశ్వరి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకుమార్, ఎంఈఓ శ్రీధర్, ఏపీవో ఓబులప్ప, హౌసింగ్ ఏఈ మాసప్ప, ఏపిఎం నాగరాజు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న హింసపై ఐద్వా పోరు యాత్ర

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ అంబేద్కర్ సర్కిల్ నందు శుక్రవారం మహిళలపై జరుగుతున్న హింస పైన అసమాన తల పైన ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో పోరుయాత్ర నిర్వహించారు. ఈ బస్సు యాత్ర హిందూపురం నుంచి ప్రారంభమై విజయవాడలో 8తేదిన ముగుస్తుందని, ఐద్వా మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి తెలిపారు. మహిళలకు పురుషులకు సమానత్వాన్ని ప్రోత్సహించాలని, చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును చట్టం చేయాలని, జస్టిస్ వర్మ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, ఈ పోరు యాత్ర ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళా వాలంటీర్లు బృందనాట్యంతో ప్రజలను ఎంతగానో ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు అలివేలమ్మ, రాష్ట్ర కోశాధికారి సావిత్రమ్మ, జిల్లా గౌరవ అధ్యక్షులు దిల్షాద్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - అగళి : పర్యావరణ పరిరక్షణను పెంపొందించుకోవాలని వార్డెన్ సికిందర్ భాష తెలిపారు. మండలకేంద్రంలో ని తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం హాస్టల్ ఆవరణంలో తహసిల్దార్ జమానుల్లా ఖాన్ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ

సందర్భంగా తాహసిల్దార్ జమానుల్లా ఖాన్ డిప్యూటీ తాహసిల్దార్ సుబ్బారావు, ఎంపీడీవో కార్యాలయం ఏవో శ్రీనివాసరావు, ఆర్ఐ గురన్న, హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష, ఆయా కార్యాలయ ఆవరణంలో వివిధ రకాల మొక్కలను నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తహసిల్దార్ జమానుల్లాఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా తమ ఇంటి పరిసర ప్రాంతాలను కూడా మొక్కలు నాటుకోవాలని, ఈ సందర్భంగా పర్యావరణాన్ని గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం ఏవో శ్రీనివాసరావు, గ్రామ రెవిన్యూ అధికారి దొడ్డేగౌడ్, సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.